
# వాస్తవం

## కె. తాయారమ్మ



**"అత్తయ్యా నీ బాల్య స్నేహితురాలట, మా తాత గారింటికి వచ్చింది! నిన్ను చూడాలంటోంది! తీసుకురానా?" పరుగెత్తి వచ్చినట్లుంది, ఆయాసంతో రొప్పుతూ చెప్పింది శ్రీజ.**

పుస్తకంలోంచి ముఖం పైకెత్తాను.

ఏదో సమాధానం చెప్పమన్నట్లు నిలబడి వుంది శ్రీజ.

"నా బాల్య స్నేహితురాలా? ఎవరై వుంటారు? రిటైర్మెంటుకి దగ్గరపడిన నేను ఏం గుర్తు చేసుకోగలను?"

కళ్ళజోడు సవరించుకుంటూ ఆలోచిస్తున్నాను.

"అత్తయ్యా!" శ్రీజలో అసహనం చోటు చేసుకుంటోంది.

చిన్నగా నవ్వుతూ ఆ పిల్ల తలమీద చెయ్యి వేసి నిమిరాను. "సారీరా!" అంటూ.

బుంగమూతి పెట్టి అంది శ్రీజ. "ఇంతకీ అత్తయ్యా ఆమెను తీసుకు రమ్మన్నావా? వద్దా?"

"తీసుకురా! ఇంతకీ ఎవరామె? ఇన్నేళ్ళకి గుర్తు పెట్టుకుని వస్తోందంటే నాకు బాగా దగ్గర స్నేహితురాలయి వుంటుంది" ఆమె పేరు ఏమిటని చెప్పింది శ్రీజా?"

వెనుదిరిగి వెళ్ళిపోతున్న శ్రీజ ఠక్కున ఆగి చెప్పింది. "అలకనంద!" అని.

నాలో ఆనందం పొంగి పొరిలింది. "అలకనందా?" అలకనందని చూసి నలభయ్యేళ్ళు దాటింది.

"ఇంక వెళ్ళొచ్చా?" కోపంగా ప్రశ్నించింది శ్రీజ. నా ఆలోచనలతో శ్రీజ సహనానికి పరీక్ష పెడుతున్నాననిపించింది.

"వెళ్ళు!" అన్నాను. మళ్ళీ పుస్తకంలో తలదూరుస్తూ.

"అత్తయ్యా నువ్వు అందర్నీ అంటావు చరిత్ర సృష్టించొద్దని! ఇప్పుడిదేంటి? ఇంత చరిత్ర?" అనేసి వెళ్ళిపోతున్న శ్రీజ మాటలు నా కర్ణపుటాల్ని తాకి గాలిలో కలిసిపోయాయి.

చరిత్ర పాఠాలు చెప్పి చెప్పి వుండటం చేత నేను ప్రతిక్షణం వాడే డైలాగ్ అది. చరిత్ర సృష్టించద్దు!" అని.

"అలకనంద!" ఆ పేరు వినగానే మనసు ఆహ్లాదంతో పులకించి పోయింది. "ఏనాటి స్నేహం! మనసు అట్టడుగు పొరల్లోంచి తన్నుకొచ్చిన చిన్ని జ్ఞాపకం అలకనంద!"

నాడు చుక్కల్లో చంద్రుళ్ళా వెలిగిపోయేది అలకనంద మా స్నేహితురాళ్ళందరి మధ్య.

"అలకనంద మరోపేరు "వెన్నెల బొమ్మ!"

"అరుగో అత్తయ్యా వాళ్ళొస్తున్నారు!" అంటూ తుర్రుమంది శ్రీజ.

శ్రీజ మా ఆఖరి తమ్ముడు శ్రీను కూతురు. సెయింట్ మేరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఏడవ తరగతి చదువుతోంది.

వాళ్ళు వస్తున్నారు లోపలికి.

కళ్ళ జోడు సవరించుకుంటూ చూశాను వాళ్ళని.

వృద్ధాప్యానికి దగ్గరవుతున్న మగ, ఆడ. కళ్ళజోడు పవరు తగ్గిందా! లేక వెన్నెలబొమ్మ మసకబారిందా?"

"అలకా!" అన్నాను ఎదురుగా వెళ్ళి ఆమెను కౌగిలించుకుంటూ.

ఆమె ముఖంలో వెయ్యి జ్యోతుల కాంతులు "ప్రణతీ!"... ఎన్నాళ్ళకు చూశాను నిన్ను. భగవంతుడు దయామయుడు సుమా! మా బంధువులమ్మాయికి ఈ ఊరులోనే పెళ్ళి! నువ్వు ఇక్కడే లెక్చరర్ చేస్తున్నావని ఆ మధ్య ఎవరో చెప్పారు! నిన్ను చూడొచ్చు కదాని ఈ పెళ్ళి పేరుతో ఇలా వచ్చాను. ఇంతకీ నువ్వెలావున్నావు?"

"సన్యాసిని ఎలా వుంటాను? రా! అలా కూచుని మాట్లాడుకుందాం! మీరూ రండి!" అన్నాను ఆమె భర్తవైపు తిరిగి.

ఇద్దరూ వచ్చి సోఫాలో కూచున్నారు.

శ్రీను భార్య కాఫీలు తెచ్చింది. నా మనసు ఎరిగి ప్రవర్తిస్తుంది. శ్రీను భార్య సరసు.

వారిద్దర్నీ చూస్తున్నాను. అలక జుట్టంతా నెరిసిపోయింది. అయినా ఏదో అందం. వేషధారణ అతిసాధారణంగా వుంది.

## తల్లిదండ్రులతోనే వైరం!



**జా**తీయ ఉత్తమనటిగా గుర్తింపు తెచ్చుకున్న మీరా జాస్మిన్ ఇంటి గొడవలతో సతమతమైపోతోంది. తనకు కొత్త జీవితాన్నిచ్చిన మలయాళ దర్శకుడు, ప్రియుడు లోహితాదాస్‌ని పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకుంది మీరాజాస్మిన్. త్వరలో వారిద్దరూ ఒకటవనున్నారన్న వదంతులూ వినిపించాయి. అయితే వీరి పెళ్ళిని మాత్రం ఆమె తల్లిదండ్రులు వ్యతిరేకించారు. చిన్నపిల్లని చేసి లోహిత్ మీరాని మోసం చేశాడని వారు తిట్టిపోశారు. ఇప్పుడు కొత్తగా 'తను సంపాదించుకున్న డబ్బును తన తల్లి దండ్రులు తీసేసుకుని తిరిగి వాపసు చేయడం లేదంటూ' మీరా పోలీసులకి ఫిర్యాదు చేసింది. కొసమెరుపేమంటే 'తమ ప్రేమ ఒట్టిదేనని' లోహిత్ ప్రకటించాడు.

చేతికి రెండేసి ఎర్ర గాజులు సైడు బంగారం గాజులతో సహా. పగడాలు ముత్యాలు కలిపిన ఒకటి రెండు నగలు. లేతాకు పచ్చ బెంగాల్ కాటన్ చీర.

"ఇంతకీ నువ్వు పెళ్ళి చేసుకోనేలేదన్న మాట?" తెల్ల దానిమ్మల్లాటి పళ్ళు తళుక్కున మెరిసేలా ప్రశ్నించింది.

అలక పళ్ళు మాత్రం గట్టిగా వున్నట్లే వున్నాయి.

"లేదు!" అన్నాను ఆమె వైపు చూస్తూ.

మౌనం వహించింది అలక.

అలక భర్తతో చాలా సేపు మాట్లాడాను. ఒకప్పుడు అలక ప్రేమించి పెళ్ళి చేసుకున్న భర్త ఆయన. ఏదో కంపెనీలో ఉద్యోగం చేసి రిటైరయ్యాడట. మాటల మధ్యలో చెప్పింది అలక. తనకి ఇద్దరు అమ్మాయిలూ ఒక అబ్బాయీనట. అబ్బాయి హైదరాబాదులో మంచి ఉద్యోగమే చేస్తున్నాడట! అక్కడ పెద్ద ఇల్లు కట్టాడట! ఆ ఇంటికి తనపేరే పెట్టాడట. "అలకనంద" అని.

ఎప్పుడూ హైదరాబాద్ వచ్చినా తన ఇంటికి రమ్మని కొడుకు, కోడలు తమని దైవ సమానంగా చూస్తారని, తన మాట జవదాటరని, కూతుళ్ళిద్దరికీ మంచి సంబంధాలు వచ్చి పెళ్ళిళ్లయ్యాయనీ, వాళ్ళు అత్తవారిళ్ళకి వెళ్ళి చక్కగా కాపురాలు చేసుకుంటున్నారనీ ఇంకా ఎన్నెన్నో చెప్పింది.

ఇంతలో మూనూ "మమ్మీ ఆకలి!" అంటూ వచ్చింది.

"అత్తయ్య నడిగి ఏదైనా తీసుకు తిను!" అన్నాను ఆ పిల్లను మురిపెంగా చూస్తూ.

"మమ్మీనా?" ప్రశ్నార్థకంగా చూసింది అలక.

"అదంతే!" అన్నాను నవ్వుతూ.

ఈసారి అనుమానంగా చూసింది. ఆమెలో ఏదో అలజడి!

ఆ క్షణంలో ఏ సమాధానం చెప్పకుండానే వాళ్ళని భోజనాలకి తీసుకు వెళ్ళాను.

సరసు వండిన వంటలు వాళ్ళకు బాగా నచ్చాయి.

అలక ముఖంలో కవళికలు గమనిస్తూనే వున్నాను. మూనూ ఎవరన్నదే ఆమె ప్రశ్న.

ఆ రాత్రి చెప్పాను మూనూ గురించి.

ఆ రాత్రి తెల్లార్లూ నిద్రపోలేదు మేము! చాలా చాలా విషయాలు మాట్లాడుకున్నాము. మధ్య మధ్య అలక భర్త సుదర్శన్ కూడా మాటలు కలిపాడు.

అలక తన గొప్పదైన జీవితం గురించి పదే పదే చెప్పింది. తన ఇల్లు, పిల్లలు గృహిణిగా, తల్లిగా, అమ్మమ్మగా, నాన్నమ్మగా తనెంత ఎత్తుకి ఎదిగిందో చెప్పింది. పెళ్ళీ పిల్లలూ లేని జీవితం వృథా! అన్నట్లు మాట్లాడింది. పెంచిన బిడ్డలకి మనమీదెందుకు ప్రేమాభిమానాలొస్తాయి? అంటూ ఈసడింపుగా మాట్లాడింది.

నేను నవ్వి ఊరుకున్నాను.

"నా పేగు తెంచుకు పుట్టిన బిడ్డలు కనుక వాళ్ళు నన్ను పువ్వుల్లో పెట్టి చూస్తున్నారు!" అంది గర్వంగా.

"అవన్నీ నన్నే అని నాకు తెలుసు!" మౌనం వహించి ఊరుకున్నాను.

## చేప మందు



హైదరాబాద్‌లో ప్రతి ఏటా జూన్ నెలలో గౌడ కుటుంబం ఉబ్బసం (ఆస్మా) తో బాధపడేవారికి ఉచితంగా చేప మందు లక్షలాది ప్రజలకు ఇస్తారన్న సంగతి చాలామందికి తెలుసు. మనదేశం నలుమూలల నుండి రోగులు వచ్చి వారి మందు సేవించటం టీ.వి.లలో, పత్రికలలో చూస్తున్నాము. మందు ఫార్ములా మాత్రం గౌడ కుటుంబ సభ్యులు రహస్యంగా ఉంచుతారు. వారు చెప్పేదేమంటే వారికి ఈ మందు రహస్యం తరతరాలుగా తమ పూర్వుల నుండి లభించినదనీ దాన్ని పరులకి చెప్పగూడదన్న నియమం ఉన్నదనీ, హైదరాబాద్ వాస్తవ్యులు సి.ఎన్. వెంకటరావు ఈ మందు వివరాలు తెలియపరచకుండా ప్రజల మీద వాడటం హానికరమనీ, దీన్ని శాస్త్రపరంగా పరీక్షింప చేయాలనీ కోరుతూ హైకోర్టులో పబ్లిక్ లిటిగేషన్ యాక్టు కింద కేసు వేశారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు దేశంలోని గవర్నమెంటువారి మూడు పెద్ద కెమికల్ ల్యాబ్స్ డ్రగ్స్ మరియు మేజిక్ యాక్టు కింద మందు శాంపుల్స్ తీసుకొని క్షుణ్ణంగా పరీక్షించాయి. పరీక్షలో ఏకగ్రీవంగా తేలిందేమంటే ఈ చేప మందులో ఉబ్బసాన్ని పోగొట్టే ఎటువంటి పదార్థాలు లేవని. దీని మీద హైకోర్టు స్పందించి డ్రగ్ కంట్రోలర్‌ని ఈ రిపోర్టులను రెవ్యూ చేసి తమ సలహాను తెలియచేయవలసిందిగా కోరింది. కానీ కోర్టు తన ఆర్డరులో కాలపరిమితి నియమించలేదు. డ్రగ్ కంట్రోలర్ ఎడిజిఎమ్ ప్రకారం చేప మందు అలోపతి మందు కాదు కాబట్టి డ్రగ్ కంట్రోల్ ఆక్టు కింద దీని మీద ఎటువంటి చర్య తీసుకోవటానికి వీలుపడదు అని.

ఈ నేపథ్యంలో గౌడ కుటుంబీకులు వచ్చే సంవత్సరం జూన్ నెలలో తిరిగి చేప మందు ఉచితంగా ఇచ్చే కార్యక్రమం చేపడతారా? అనేది లక్షలాది ఉబ్బసం రోగుల మనస్సులలో మెదిలే ప్రశ్న.

– వి.కె. మోహన్

"మూనూని హైదరాబాద్‌లో చదివించాలనుకుంటున్నాను! అన్నాను మాటల సందర్భంలో.

"మా ఇంట్లో వుంచి చదివించు!" కొడుకూ కోడలూ ఉద్యోగాలకి వెళ్ళిపోతారు! ఇంట్లో నేనూ ఆయనే! కావలసినంతా కాళీ!" అంది అలక.

"చూద్దాంలే!" అన్నాను.

మరునాడు అలక వెళ్ళిపోతుంటే చీరా జాకెట్టూ పెట్టాను బొట్టు పెట్టి.

అలక కన్నులలో సన్నటి నీటి తెర కదలాడింది.

వాళ్ళు వెళ్లాక ఇల్లంతా శూన్యంగా అనిపించింది. అప్పటి స్నేహం ఇప్పుడు ఎదుట నిలిచి గిలిగింతలు పెట్టి మళ్ళీ కనుమరుగయ్యింది.

మళ్ళీ రొటీన్ జీవితం!

రోజులు దొర్లుతున్నాయి.

మూనూ నా ఆశల్ని, ఆశయాల్ని నిలబెడుతూ ఇంజనీరింగు ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించింది.

హైదరాబాద్‌లో సీటొచ్చింది.

అప్పుడు గుర్తొచ్చింది అలకనంద మళ్ళీ.

కొన్ని వందల మంది విద్యార్థుల మధ్య హాస్టల్లో చదివించడం కంటే హాయిగా మూనూని అలక దగ్గరే వుంచితే బావుంటుందేమో? అనుకున్నాను.

అన్ని విషయాలు కనుక్కు రావడానికి హైదరాబాద్ బయలుదేరాను.

రిజర్వేషన్ కంపార్టుమెంటులో కూర్చున్నాను. రైలు ఊపందుకుంది. రైలుతో పాటు పరుగులు తీస్తున్న చెట్లు, పుట్టలు నయనానందాన్ని కలగజేస్తున్నాయి. నాకు రైలు ప్రయాణం అంటే చాలా ఇష్టం.

ఇంక నా నుంచి మూనూ కొన్నాళ్ళు ఎడంగా వుంటుంది. ఇంత వరకూ ఆ పిల్లని ఒక్క రోజు కూడా విడిచి పెట్టి ఉండలేదు! నా ఆశల్ని కలల్ని నిజం చేస్తున్న మూనూ అంటే నాకు పంచప్రాణాలు! కించిత్ గర్వం కూడా.

"అసలు మూనూ ఎవరు? నేనెవరు?"

ఒక్కసారి గతం కళ్ళ ముందు కదలాడింది.

* * *

సరిగ్గా పద్దెనిమిదేళ్ళ క్రితం నేను తిరుమలేశుని దర్శించుకుని తిరిగి వస్తున్నాను! రిజర్వేషన్ కంపార్టుమెంట్‌లో నేను కాక మరి కొద్ది మంది జనం మాత్రమే వున్నారు. ఇంతలో చేతిలో పసిబిడ్డతో ఎక్కిందో యువతి. ఆమెకు ఇరవై ఏళ్ళుండొచ్చు!

నా ఎదురుగా వచ్చి కూచుంది. పసిబిడ్డ గుడ్డలలో కదులుతోంది. ఆమె బైట శూన్యంలోకి చూస్తోంది. మళ్ళీ బిడ్డవైపు చూస్తోంది. ఆమె చూపులతో బెదురు కనుపిస్తోంది.

ఇంకా పచ్చి బాలింతరాలిలా వుందామె.

"ఏ ఊరు వెళ్ళాలి?" అన్నాను.

ఆమె "ఆ... ఊ...!" అంటూ నసిగింది. సమాధానం చెప్పలేకపోయింది.

ఒక్కసారి బిడ్డ గుక్కపట్టి ఏడ్వసాగింది. బిడ్డని దగ్గరగా తీసుకుని ఆకలి తీర్చింది.

పాపని దగ్గరగా పొదువుకొని కన్నీళ్ళు విడుస్తోంది.

"బిడ్డ మగా? ఆడా?" అన్నాను. ఏదో మాట్లాడాలి కదాని "ఆడబిడ్డ!" అని మళ్ళీ బైటికి చూడసాగింది.

"ఐసీ!" మీరెక్కడికెళ్తున్నారు మళ్ళీ ప్రశ్నించాను.

"ఏమో!" నిర్లిప్తంగా అంది.

"మీ భర్త ఏం చేస్తుంటారు? ఎక్కడుంటారు?"

"భర్తా? వాడో దుర్మార్గుడు!" అంది.

గుడ్డలు తొలిగించి పాపను చూశాను. తెల్లగా దంతపు బొమ్మలా వుంది. ఇంకా బొడ్డు కూడా వూడినట్లు లేదు! పురిటిగుడ్డు! ఈ సమయంలో ఈమె ఒంటరిగా ఈ ప్రయాణం ఏమిటి?" అయోమయంగా అనిపించింది.

పాప బట్టలు పాడు చేసినట్లుంది. చిరాకుగా తుడుచుకుంటోంది. "ఒక్కసారి పాపని చూస్తారా? బట్టలు బాగుచేసుకు వస్తాను!" అంది.

"సరే వెళ్ళిరండి!" అన్నాను పాపని అందుకుంటూ.

మెత్తగా దూదిలా వుంది పాప. గులాబీ రంగు బుగ్గలు. ఆల్చిప్పల్లాంటి కళ్ళు. పిడికిళ్ళు మూసి నా ఒడిలో నిద్రకుపక్రమించింది.

"ఆమె వచ్చాక ఆమె వివరాలడిగి

గమ్యస్థానం చేర్చాలి! పాపం ఆడకూతురు! ఏ కష్టాలలో వుందో" అనుకున్నాను.

క్షణాలు గడుస్తున్నాయి. నా కళ్ళు ఆమె కోసం నిరీక్షిస్తున్నాయి. ఆమె రాలేదు! "ఏమిటిది?" రైల్లో వున్న కొద్ది మంది పట్టించుకునే స్థితిలో లేరు.

పాపని బెర్తు మీద పడుకోబెట్టి డోరు దగ్గరకెళ్ళి చూశాను. ఆమె కనుపించలేదు. అంత క్రితమే బండి ఏదో స్టేషన్‌లో కొద్ది సెకండ్లు ఆగి మళ్ళీ పరుగు లంకించుకుంది. ఎవరో ఒకతన్ని అడిగాను. "ఎవరో ఒక ఆడమనిషి కిందటి స్టేషన్లో దిగిపోయింది!" అన్నాడు.

"భగవాన్ ఏమిటీ పరీక్ష?" పాప గుక్కపట్టి ఏడవసాగింది. ఆమె సీట్లో వదిలిపెట్టిన చేతి సంచి తీసి చూశాను. పాలసీసా, రెండు గుడ్డలు వున్నాయి.

గుడ్డ తీస్తూ వుంటే ఓ కాగితం మడత కిందకి జారింది. దాన్ని విప్పి చూశాను.

వంకర టింకరగా రాసి వున్నాయి అక్షరాలు.

"నేను మోసపోయాను!" నా చేతులతో నేను చంపలేక బిడ్డని వదిలి వెళ్తున్నాను! మీరు ధర్మాత్ములైతే బిడ్డని పెంచి పెద్ద చెయ్యండి! లేకపోతే ఇదే రైల్లోంచి క్రిందికి విసిరెయ్యండి. ముందే చీటీ రాసి పెట్టుకుంది. నేను కాకపోతే ఎవ్వరైనా దీన్ని ఎదుర్కోవలసినదే!"

బిడ్డ నాకు దైవం యిచ్చిన వరంగా భావించి నాతో తీసుకు వచ్చి పెంచి పెద్ద చేశాను.

మూనూ నా ప్రాణం!


రైలు ఏదో స్టేషన్‌లో ఆగినట్లుంది. జనం ఒకటే సందడి.

గతంలోంచి వర్తమానంలో కొచ్చాను.

"ఇక కొద్ది గంటలలో అలకనందని చూడబోతున్నాను" అన్న ఆనందం నన్ను నిలవనియ్యడం లేదు.

మళ్ళీ గతాన్ని తవ్వుకుంటూ వెళ్ళింది మనస్సు.

అలకనంద వాళ్ళ నాన్నగారు ఫారెస్టు ఆఫీసర్‌గా ఆ ఊరు వచ్చారు. అప్పుడు నాకు ఏడేళ్ళు! మొదట శివాలయంలో పరిచయ మయ్యింది నాకు అలకనంద. నల్లని గౌను, ముఖాన పైసా అంత బొట్టు! తనదీ నా వయసే! పలకరింపుగా నవ్వింది నన్ను చూసి.





## భామా కలాపం

సాహిత్య-సౌందర్య-భక్తి వ్యాసాలు

రచయిత్రి - శ్రీమతి రత్నా మహీధర్

వెల రూ. 50/- 95 పేజీలు

ప్రతులకు రత్నా మహీధర్ 3-6-678, ఎఫ్.నెం.20బి, స్ట్రీట్ నెం.10, హిమాయత్ నగర్, హైదరాబాద్.




భామాకలాపం అంటే ఏదో నృత్యానికి సంబంధించిన పుస్తకం అనుకుంటాము. కానీ అట్టమీదే స్పష్టంగా భామల కలాపాలకు సంబంధించిన వ్యాసమాలిక అని ప్రచురించారు. వ్యాసాలన్నీ స్త్రీలకి సంబంధించిన సమస్యలను కూలంకషంగా ఒక్కొక్క చోట హాస్యాత్మకంగా చర్చించారు రచయిత్రి. కొన్ని వ్యాసాలు నవ్విస్తూ చురకలేశారు. ఆడదే వంట చెయ్యాలా అంటూ సమాజానికి సవాలు కూడా విసిరారు. ఉపాధ్యాయుల సాధక బాధకాలు ఉన్నవి ఉన్నట్టుగా రాశారు. వీటికి తోడు సౌందర్యాభివృద్ధి ఎలా చేసుకోవాలో చిట్కాలు కూడా ఉన్నాయి. అన్ని చిట్కాలు కూడా ఇంట్లోనే చేసుకొని ఉపయోగించుకొనేవిగా ఇవ్వటం ఇందులో విశేషం. ఆఖరుగా భక్తి వ్యాసాలు కూడా జోడింపబడ్డాయి. బాబాపై భక్తి సాక్షీభూతంగా నిరూపిస్తూ ఆధ్యాత్మికతను కూడా బోధిస్తూ వ్యాసాలున్నాయి. శైలి చాలా బాగుంది. మహిళలందరూ (భామలందరూ) కొని చదవదగ్గ పుస్తకమిది.

**సమీక్ష : లలితాకుమారి**

అదే మా స్నేహానికి బీజం. సత్య, తిరుమల, వల్లి, పాపాయి, కమ్మూ, అందరూ మా నేస్తాలే! మా ఆటలకి అంతే వుండేది కాదు! అందరం కలిసి బడి ఎగ్గొట్టి బొమ్మల పెళ్ళిళ్ళు చేసేవాళ్ళం. గుజ్జనగూళ్ళూ, అట్లతద్ది వస్తే మా హడావిడి అంతా ఇంతా కాదు. శరచ్చంద్రికలలో వెన్నెల కుప్పలు ఆడుకునే వాళ్ళం.

"అలక్ననందా!" నీ పేరు తమాషాగా వుంటుంది అనేదాన్ని.

"నీ పేరు అర్థం ఏంటో?" అంటూ నవ్వేది అలక.

"నా పేరులో ఓంకారం వుంది తెలుసా?" అంటూ నేనూ నవ్వేదాన్ని.

మా స్నేహం పెరిగి పెద్దదవుతోంది. అలకకి చదువు మీద ఇంట్రస్టు లేదు! నాకు చిన్నప్పటినించీ చదువు మీద శ్రద్ధ ఎక్కువ. నా ఆసక్తిని గ్రహించిన అమ్మానాన్నలు నన్ను పట్నంలో చదువుకి పెట్టారు. అప్పుడప్పుడు సెలవుల్లో కలుసుకుంటూ వుండేవాళ్ళం అలక మేమందరం.

నేను ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలు రాసి వచ్చే సరికి అలకనందకి పెళ్ళి కుదిరిందని తెలిసింది.

అలక మీద ఇంకా ఇద్దరు అక్కలు పెళ్ళికి వున్నారు. అయినా ఇదేమిటి? తరువాత సత్య చెప్పింది. "వాళ్ళ అక్కల్ని చూడటానికి వచ్చిన పెళ్ళికొడుకు అలకనందని యిష్టపడ్డాడట!" ఒక ఆడపిల్ల చెల్లినా సంతోషమే అని అలకనంద పెళ్ళికి తల్లిదండ్రులు అంగీకరించారట!"

ఆ సెలవులలో సుదర్శన్‌తో అలకనంద పెళ్ళి జరిగిపోవడం, అతనితో ఆమె కాపురానికి వెళ్ళిపోవడం జరిగిపోయాయి.

"తరువాత నేను దాదాపు అలకనందని మర్చిపోయాననే చెప్పాలి!" మళ్ళీ ఇన్నాళ్ళకి అలకనందతో అనుబంధం ఏర్పడింది!"

**(ముగింపు వచ్చే సంచికలో)**



# వాస్తవం

**కె. తాయారమ్మ**

(గత సంచిక తరువాయి)

**సికింద్రాబాద్ స్టేషన్లో ఆగింది రైలు. ఆ రోజు నాలుగు గంటలు లేటు బండి! అందుచేత రాత్రి పది గంటలయ్యింది బండి గమ్యం చేరే సరికి.**

ఒకసారి అడ్రసు కాగితం తీసి చూసుకుని అలకనంద ఇంటికి బయలుదేరాను ఆటోలో. అడ్రసు సులువుగా దొరికింది.

ఇంటి ముందు ఆటో ఆగింది. ఇంటి పేరు చూశాను. సిమెంటు పలకమీద "అలకనంద" అని చెక్కివుంది.

ఆటో అతనికి డబ్బులిచ్చి పంపించి కాలింగ్ బెల్ నొక్కాను.

ఓ నడివయసు స్త్రీ వచ్చి తలుపు తెరిచి ప్రశ్నార్థకంగా చూసింది నా వైపు.

"అలకనంద ఇల్లు ఇదేనా? మీరెవరు?" అంటూ ప్రశ్నించాను. "బావుందమ్మాయ్ ఇంటి కొచ్చి నేనెవరని అడుగుతున్నావా? ఇంతకీ నువ్వెవరు?" అంది ఆమె తిరిగి.

కొంచెం సిగ్గుపడ్డాను నేను నా ప్రవర్తనకి.

"నా పేరు ప్రణతి! అలకనంద స్నేహితురాల్ని! చాలా దూరం నుంచి వచ్చాను! అలకనంద ఈ అడ్రసు ఇచ్చి నన్ను రమ్మంది. మీరు ఇందులో అద్దెకి వుంటున్నారా?" మరో తెలివితక్కువ ప్రశ్న సంధించాను.

"ఏమ్మా చెప్తూవుంటే నీకు కాదూ? ఈ ఇల్లు మా సొంతం! మా పెద్ద అమ్మాయి పేరు అలకనంద! ఆ పిల్ల పుట్టేక మాకు బాగా కలిసి వచ్చింది. అందుకే ఈ ఇంటికి ఈ పేరు పెట్టుకున్నాము! అన్నట్టు మరిచాను కొన్నాళ్ళ కిందట అలకనంద పేరుగలావిడ ఈ ఇంట్లో అద్దెకుండేది భర్త, కొడుకు, కోడలితో. ఆవిడ మీకు డంబాలు చెప్పిందన్న మాట!"

అప్పుడు రాత్రి పన్నెండు గంటలయ్యింది. ఈ రాత్రి వేళ నేను ఎక్కడికెళ్ళగలను? తటపటాయిస్తున్న నాతో ఆమె అంది. "ఈ రాత్రికి మా ఇంట్లో తలదాచుకోండి! "ఇప్పుడెక్కడికి వెళ్తారు? తెల్లారి వెళ్దురుగాని" అంది.

"బ్రతుకు జీవుడా!" అనుకున్నాను. ఎంత పొరపాటు జరిగింది? అలకనంద మాటలు గుడ్డిగా నమ్మాను!"

ఆ రాత్రి నాకు ఆ అపరిచిత వ్యక్తి ఆశ్రయమిచ్చింది. భగవాన్ మనస్సులోనే ఆ దైవాన్ని స్మరించుకున్నాను.

రెండు గోధుమ రొట్టెలు, గ్లాసు మజ్జిగ ఇచ్చింది. మాటల సందర్భంలో అందామె. "నువ్వంటున్న నీ స్నేహితురాలు అలకనంద ఇప్పుడు చిక్కడపల్లిలో వుంటున్నదట! ఆ మధ్య మా మనవడికి కనబడిందట!" అంటూ ఇంటి గుర్తులు చెప్పిందామె.

"అలాగా!" అన్నాను నిర్లిప్తంగా. అప్పటికే నా అంతరంగంలో చిన్న మార్పొచ్చింది.

సడెన్‌గా కుముద పిన్ని గుర్తుకొచ్చింది. కుముద పిన్నిది చిక్కడపల్లే! ఆమె కొన్నాళ్ళు కొడుకుల దగ్గర అమెరికాలో వుండొచ్చింది. ప్రస్తుతం హైదరాబాద్‌లోనే వుంటున్నదట! రేపు అక్కడికెళ్తే కావలసినంత కాలక్షేపం. కుముద పిన్నికి ఆరా లెక్కువ. ఆవిడే చెప్తుంది అలకనంద అడ్రసు కూడా.

అన్నట్టు ఒక్క విషయం! కుముద పిన్నీ నేను ఒకే వయసు వాళ్లం! కుముద పిన్ని నాకంటే మూడు గంటల ముందు పుట్టిందట! అమ్మమ్మ బిడ్డను కని అమ్మ ప్రసవానికి సాయ పడిందిట!

ఆ కాలం వేరు! మనుష్యులు ఆరోగ్యంగా వుండే వారు తల్లీ కూతుళ్ళు, అత్త కోడళ్ళు కూడా బిడ్డల్ని కంటూ ఉండేవారట ఒకే కాలంలో.

మరునాడు ఉదయాన్నే ఆమె దగ్గర సెలవు తీసుకుని ఇంకా నాకున్న పనులన్నీ చూసుకుని సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో కుముద పిన్ని ఇంటికి వెళ్ళాను.

నన్ను చూస్తూనే సాదరంగా ఆహ్వానించింది కుముద పిన్ని. ఇద్దరం సమ వయస్కులం. చిన్నప్పుడు ఒకే చోట పెరిగాం స్నేహితుల్లా.

కుముద పిన్ని రుచికరంగా వండి కొసరి కొసరి వడ్డించింది. ఇద్దరం సరదాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేశాము.

నేను కుముద పిన్నిని చూసి పదేళ్ళయింది.

అమెరికా కబుర్లు అన్నీ చెప్పింది కుముద పిన్ని. కాని తనకి అక్కడ వుండాలనిపించలేదట! అందుకే ఇండియా వచ్చేసిందట! ఇక మరి వెళ్లే ప్రసక్తేలేదంది. మెరుపులాంటి ఆలోచన వచ్చినా, వెనువెంటనే సర్దుకున్నాను!

కుముదపిన్ని ఇల్లు చాలా పెద్దది. అందంగా వుంది. కుముదపిన్ని ఇంట్లో కొంత భాగం అద్దెకిచ్చి, మిగిలినది తను వుంచుకుంది. ఆ ఇంట్లో రెండు పోర్షన్లవాళ్ళు అద్దెకున్నారు.

"పద ప్రణతీ మేడమీదికెళ్ళి కబుర్లు చెప్పుకుంటూ పడుకుందాం!" అంది.

ఇద్దరం పైకెళ్ళాం! చాలా సేపు కబుర్లు చెప్పుకున్నాం! మాట్లాడుతూనే నిద్రలోకి జారిపోయింది కుముద పిన్ని.

ఎవరివో మాటలు వినిపిస్తున్నాయి.

"మీరు మరీ జావకారి పోతున్నారు కోడలు పిల్ల దగ్గర. రాను రాను ఈ అగ్ని హోత్రం నేను భరించలేకుండా వున్నాను!" నన్ను ఎన్నో విధాల హింసిస్తున్నది ఆవిడగారు. హాయిగా మన పల్లెటూరు వెళ్ళి వుందాం అండీ అంటే నా మాట వినరు."

గతుక్కుమన్నాను!

సందేహంలేదు! అవి అలకనంద మాటలు!

కిటికీ దగ్గరకెళ్ళి నిలుచున్నాను. అక్కడికి కొంచెం దూరంలో డాబా మీద పడుకుని కబుర్లు చెప్పుకుంటున్నారు వృద్ధ జంట!

నా అనుమానం నిజమయ్యింది. వాళ్ళిద్దరు అలకనంద, ఆమె భర్త. ఒక్కసారి వెళ్ళి పలకరించాలనిపించింది కాని, ఈ స్థితిలో వాళ్ళు నన్ను ఏదోలా భావించవచ్చు. అందుకే నన్ను నేను తమాయించుకుని మౌనంగా తిలకించసాగాను!.

"అమ్మాయిలిద్దరూ పుట్టింటికి వచ్చి నాలుగేళ్ళయింది. ఆడపిల్లని పిలుద్దాం! ఓ పసుపుకొమ్ము పెడదాం! అన్న ఆలోచన వాళ్ళిద్దరికీ లేదు. మగాడు వాడికి తెలియకపోతే పోయె. కోడలి గారికేమయ్యిందిట? నానాటికీ నా పరిస్థితి హీనాతిహీనంగా తయారవుతోంది! మనం ఇక్కడనుండి వెళ్ళిపోదామండీ! నాలుగిళ్ళలో పాచిపని చేసుకునైనా బతకవచ్చు" అలక ఏడుపు సన్నగా వినిపిస్తోంది!

"అలకా ఈ వయసులో మనం ఒంటరిగా బ్రతకగలమా? పైగా నా రిటైర్మెంటు డబ్బంతా కొడుక్కే ఇచ్చేశాము కదా! ఇంక మన దగ్గర ఏముంది. కష్టమో నష్టమో భరించక తప్పదు." మృదువుగా అనునయిస్తున్నాడు ఆమె భర్త.

ఎందుకో నా హృదయంలో సన్నని బాధ మెలితిరిగింది.

"అలకనంద బాల్యం ఎంత హుందాగా గడిచింది!"

ఆటల్లో ఎప్పుడూ పైచెయ్యి వుండాలనేది! తను మహారాణి. మేమందరం మంత్రి, దండనాధుడు, ఇష్టసఖులు, చెలికత్తెలు ఇలా సాగిపోయేవి దాని ఆలోచనలు. నేనొక రాజ్యాన్ని స్థాపిస్తాను! అనేది. ఎప్పటికైనా నా పేరుతోనే ఒక మహల్ నిర్మిస్తాను! అనేది.

వాళ్ళ మాటలు సద్దుమణిగాయి. ఆ కిటికీ దగ్గర అలా ఎంత సేపు నిలుచున్నానో నాకే తెలియదు.

తెల్లారి ఐదు గంటలకి తెలివొచ్చింది. మళ్ళీ ఆ కిటికీలోంచి కిందికి చూశాను! పంపువచ్చినట్టుంది. వాటాల వారీగా నీళ్ళు పట్టుకుంటున్నారు అందరూ.

"అలా బిందె పట్టుకు నిల్చుంటే ఇంట్లోపని ఎవరు చేస్తారు? మనవంతు వచ్చినప్పుడు వెళ్ళొచ్చు!" అంటూ కోడలు కేకేసినట్టుంది. "ఇదిగో వస్తున్నా! అంటూ బిందె ఎవరికో అప్పచెప్పి లోపలికి పరుగెత్తింది అలక.

తట్టెడు గిన్నెలు తెచ్చి పెరట్లో వేసుకు తోమసాగింది. మధ్యమధ్యలో నీళ్ళు పట్టి లోపలికి పట్టుకెళ్తోంది.

అలకనంద కథ పూర్తిగా అవగతమయ్యింది.

అబద్ధాన్ని ఎంత అందంగా చెప్పింది అలకనంద. అబద్ధాన్ని నమ్మి యింత దూరం వచ్చాను! దీన్ని జీర్ణించుకోలేకపోతున్నాను. చేదు అనుభవం ఎదురయ్యింది.

"హైదరాబాద్ అందాలు తరవాత చూద్దువుగాని ముందు ఈ కాఫీ తీసుకో!" కుముద పిన్ని ఎప్పుడు వచ్చిందో నా వెనుక నిలబడివుంది.

మౌనంగా కాఫీ అందుకున్నాను.

నేను ఎందుకు వచ్చానో ఆ పని పూర్తయ్యింది. చేదు అనుభవాన్ని మూటకట్టుకుని తిరుగుప్రయాణమయ్యాను.

ఇంకా రెండు రోజులుండమని బలవంతం చేసింది కుముద పిన్ని. కుదరదన్నాను నవ్వుతూ.

లేత నీలిరంగు గద్వాల్ చీర పెట్టింది కుముద పిన్ని నా ముఖాన బొట్టు పెట్టి.

"నువ్వో నాలుగు రోజులు మా దగ్గరకు వచ్చివుండు! శ్రీను భార్య చాలా మంచిది!" అన్నాను.

నవ్వి ఊరుకుంది కుముద పిన్ని.

"నేను వచ్చినది ఎవరికోసమో?" కుముద పిన్నికి చెప్పలేదు!" నన్నెవరూ గమనించక ముందే ఇక్కడనించి వెళ్ళిపోవాలి! ఎన్నో ఊహించుకుని వచ్చాను! కాని... కాని... ఊహలు తలక్రిందులయ్యాయి!

వీధిలోకొచ్చాను. అటువైపుగా వస్తున్న ఆటో ఆపి ఎక్కాను!

అందమైన అబద్ధం స్థానే చేదు వాస్తవం వెక్కిరించినట్లయ్యింది.

"అలకా!" అంటూ సీటుకి చేరబడ్డాను.

ఆటో స్టేషన్‌వైపుగా పరుగుతీస్తోంది. ❀

## పెళ్ళి గొడవలు!

'నా పెళ్ళి విషయంలో మా అమ్మే విలన్' అని ఉదయభాను ప్రకటించిన కొద్ది సేపటికే మరో టీ.వీ. యాంకర్ శిల్పా చక్రవర్తి కూడా పోలీసులకి ఫిర్యాదు చేసింది.



ప్రైవేట్ మీడియా కంపెనీలో పని చేసే శ్రీనివాస్ అనే వ్యక్తిని ప్రేమించి పెళ్ళి చేసుకుంది శిల్ప. కానీ అతని కుటుంబీకులు ఒప్పుకోకపోవడంతో గొడవలు వచ్చి శిల్ప దంపతులకి, తమకి ప్రాణ ముప్పు ఉందని పోలీసులకి ఫిర్యాదు చేశారు. కానీ తర్వాత ఇరువర్గాలు రాజీకి రావడంతో కథ సుఖాంతమైందట.